
# రాంగ్ నెంబర్

**–మల్లాది వెంకట కృష్ణమూర్తి**



నిజానికి సాంబమూర్తికి టెలిఫోన్ అవసరం లేదు. అది వద్దని చెప్పినా అతను ప్రమాదంలో పడేవాడు కాదు. కానీ ఇంటద్దె ఫోన్‌తో కలిసే కాబట్టి వుండనీలే అనుకున్నాడు.

ఆ ఇంటివాళ్లు అమెరికా వెళుతూ పోలీస్‌స్టేషన్ పక్కనేవున్న రెండు గదుల ఫర్నిష్డ్ ఇంటిని అద్దెకిచ్చి వెళ్లారు. నెలనెలా సాంబమూర్తి ఇంటి అద్దెని వాళ్ల బేంక్ అకౌంట్‌లో జమ చేస్తాడు.

పోలీస్ హౌసింగ్ బోర్డులో సాయంత్రం ఉద్యోగ వేళ అయ్యాక బస్సులో ఇంటికి తిరిగి వస్తాడు. రాత్రి ఎనిమిదికి వంట మొదలుపెట్టేదాకా ఏమీ తోచదు.

'తనకీ గర్ల్ ఫ్రండ్ వుంటేనా' అని ఎన్నోసార్లు అనుకున్నాడు. సన్నగా, పొడుగ్గా, తెల్లగా, కాఫీ డికాక్షన్ రంగు పంజాబీ డ్రెస్‌లో...

సాంబమూర్తి ఇంట్లో ఫోన్ ఎప్పుడూ మోగదు. అతనికి హైదరాబాద్‌లో తెలిసిన వాళ్లెవరూ లేరు కాబట్టి. అమలాపురంలోని అతని తల్లిదండ్రుల ఇంట్లో ఫోన్ ఎప్పుడూ మోగదు. అతనికి హైదరాబాద్‌లో తెలిసిన వాళ్లెవరూ లేరు కాబట్టి. అమలాపురంలోని అతని తల్లిదండ్రుల ఇంట్లో ఫోన్‌లేదు. ఏదైనా కబురుంటే ఉత్తరం రాస్తారు వాళ్లు.

అతను ఇంటికి అద్దెకి వచ్చిన నెలన్నర తరువాత ఓ సాయంత్రం వంట చేస్తుండగా మొదటిసారిగా ఫోన్ మోగింది. ఉలిక్కిపడి దానివంక చూసాడు. ఎవరైవుంటారు?

ఉడకబెట్టి పిసికిన బంగాళాదుంపల గుజ్జు అతని చేతికంటి వుంది. ఫోన్ దగ్గరకి వెళ్లి ఎడం చేత్తో రిసీవర్‌ని అందుకుని చెప్పాడు.

''హలో''

''హలో రాజూ?'' వినిపించిందో ఆడ కంఠం ఆత్రంగా, ప్రేమగా.

''ఇక్కడ రాజెవరూ లేరు. రాంగ్ నెంబర్'' చెప్పాడు.

''ఓ.. సారీ'' ఫోన్ పెట్టేసిందా అమ్మాయి.

రిసీవర్‌ని క్రెడిల్ మీద వుంచి మళ్లీ వంటలో పడ్డాడు.

ఆ అమ్మాయి రాజు అని పలికిన తీరు సాంబమూర్తి మర్చిపోలేకపోయాడు.

ఆ రాజెవరో అదృష్టవంతుడై వుంటాడు. ఆమె అతనికెందుకు ఫోన్ చేసినట్టు? ఈ రాత్రికి కలుసుకోవాలనా? వాళ్లిద్దరికీ పెళ్లయిందా? లేదా?

ఆమెకి రాజుని కలిసేందుకు ఫోన్ వుంది. తనకి ఫోన్ వుంది. కానీ ఆమెలేదు....

వెంటనే అతని మనసులో ఓ ఐడియా ఫ్లాష్ అయింది. దాన్ని గురించి ఆలోచించినకొద్దీ అతనికి ఎంతో ఎక్సయిటింగ్‌గా అనిపించసాగింది.

వంటయ్యాక టెలిఫోన్ దగ్గరికి వెళ్లి రిసీవర్ అందుకున్నాడు. తన ఏరియా ఎక్స్‌ఛేంజ్ కోడ్ అయిన మూడు నెంబర్లు 760ని డయల్ చేసాడుముందు. తర్వాత చేతికి వచ్చిన నాలుగు నంబర్లని డయల్ చేసాడు.

''హలో'' మగ కంఠం వినిపించింది.

వెంటనే రిసీవర్ పెట్టేసాడు. అలా నాలుగుసార్లు చేసాక అయిదోసారి ఓ ఆడకంఠం వినిపించింది.

''హలో''

ఏం మాట్లాడాలో తెలీలేదు సాంబమూర్తికి.

''హలో! ఎవరు కావాలి?''

వేగంగా ఆలోచించసాగాడు ఏం మాట్లాడాలా అని.

''హలో! ఎవరు కావాలి? హలో హలో''

''రాజు...రాజున్నాడా?'' అడిగాడు సాంబమూర్తి.

''ఇక్కడ ఆ పేరుగల వాళ్లెవరూ లేరు'' కోపంగా చెప్పిందామె కంఠం.

''సారీ. రాంగ్ నెంబర్ తగిలిందనుకుంటా'' అవతలి వైపు అతను చెప్పేది పూర్తిగా వినకుండానే లైన్ కట్ చేసాడు.

కొత్త ఉత్సాహంతో మరికొన్ని సార్లు డయల్ చేసాడు. మొత్తం నలుగురు అమ్మాయిలతో మాట్లాడాడు.

''హలో నా పేరు రాజు'' అంటాడు అవతలి వైపు ఆడకంఠం వినబడగానే

''రాజు ఎవరు? ఎవరు కావాలి మీకు?''

''మీరే. గుర్తు పట్టలేదా? రాజుని''

''ఏ నెంబర్ కావాలి మీకు?''

తను డయల్ చేసిన నెంబరు చెప్పాడు.

''ఈ నెంబర్‌లో ఎవరు కావాలి?''

''మీరే''

''నాకే రాజూ తెలీదే''

''మొన్న ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లో మీ ఫ్రెండ్ నన్ను మీకు పరిచయం చేసింది. భలేవారే. అప్పుడే మర్చిపోయారా?''

''ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌లోనా? ఏ ఫ్రెండ్?''

''జానకి''

''నాకు జానకనే ఫ్రెండ్ లేదు. రాంగ్ నెంబర్''

వాళ్లు లైన్ కట్ చేయకుండా వాళ్లచేత ఎక్కువసేపు ఎలా మాట్లాడించాలో ఒక్కో అమ్మాయితో మాట్లాడాక నేర్చుకోసాగాడు సాంబమూర్తి.

క్రమంగా అతనిలో ఆత్మవిశ్వాసం పెరిగింది.

మర్నాడు ఆ సంభాషణని ఇంకాస్త పెంచాడు.

''నాకు మీరు తెలుసంటున్నానా? అందమైన కళ్లున్న అమ్మాయిని ఎవరు మర్చిపోగలరు?''

''...''

''మీ ఫిగర్ బావుంటుందని మీతో తొలి పరిచయంలోనే చెప్పలేకపోయాను. ఇప్పుడు చెప్పాలనిపించి ఫోన్ చేసాను. మీమీద ఒట్టు''

కొందరు తిడితే కొందరు సమాధానం చెప్పకుండా లైన్ కట్ చేస్తారు. కొందరు పకపకా నవ్వి రాంగ్‌నెంబర్ అని ఫోన్ పెట్టేస్తారు. కొందరు ''ఏరా బాబూ నీకు వేరే ఉద్యోగం లేదా? పెళ్లి చేసుకో'' అని హితబోధ చేస్తారు.

వాళ్లు రిసీవర్ పెట్టేయకుండా ఎలా రియాక్ట్ అయినా తిట్టినా అవహేళన చేసినా నవ్వినా సాంబమూర్తికి ఎక్సయిటింగ్‌గా వుంటుంది.

మగవాళ్లు ఎత్తితే ఆ ఫోన్ కాల్ వృధా చేసేకంటే చెప్తాడు ఇంగ్లీషులో.

''ఇలాంటివి చెప్పడానికి దగ్గరవాళ్లు భయపడతారు. మీ ఫ్రెండ్ తన గొంతు గుర్తు పడతావని నన్ను చెప్పమన్నాడు. మీ ఆవిడ ఎవరితో తిరుగుతుందో మీకు తెలుసా? ఓ రైల్వే ఎంప్లాయితో. సారీ ఎంత కఠినమైన నిజమైనా చెప్పక తప్పలేదు'' వెంటనే రిసీవర్ పెట్టేస్తాడు. లేదా ''ఇంకొకరితో అఫైర్ పెట్టుకోవడానికి సిగ్గులేదూ? ఇంకోసారి నువ్వు కనుక దాన్ని కలిసినా ఫోన్ చేసినా మాట్లాడినా హుస్సేన్‌సాగర్‌లో గుర్తు తెలియని శవం హెడ్డింగ్‌కి నువ్వు బాధ్యుడవుతావు జాగ్రత్త'' అని కోపం నటిస్తూ చెప్తాడు.

ఇప్పుడు సాంబమూర్తికి ఆఫీస్ నుంచి ఇంటికి వచ్చాక తోచదన్న భయం పోయింది. పైపెచ్చు ఎప్పుడెప్పుడు ఇంటికెళదామా అని ఎదురుచూడసాగాడు.

ఆ కాలక్షేపం అతనికెంతో ఎక్సయిటింగ్‌గా వుంది. ఒకసారి ఓ ఆడది ఎంతకీ లైన్ కట్ చేయలేదు. తను ఆమెని వంటరిగా బెడ్‌రూంలో కలిస్తే ఏమేం చేయాలనుకుంటున్నాడో చెప్పించుకుని విని ఆనందించింది. చివరికి విసుగేసి సాంబమూర్తే లైన్ కట్ చేసాడు.

అప్పటినుంచి తను డయల్ చేసే నెంబర్ విధిగా రాసుకోసాగాడు. టెలిఫోన్ డైరెక్టరి వెదికి ఓ నెంబర్‌కి ఫోన్ చేస్తుంటే ఆ నెంబర్ కింద గుర్తుగా గీత గీయసాగాడు.

ఓ దిన పత్రికలో తను చేసే ఫోన్ కాల్స్ గురించి ఒకరిద్దరు రాసిన లేఖలు ప్రచురించారు కానీ ఆ దినపత్రిక సాంబమూర్తి చదవడు కాబట్టి అది అతని నోటీస్‌కి రాలేదు.

★★★

**సాంబమూర్తి** ఓ నెంబర్ కింద గీత గీసాక ఆ నెంబర్‌కి **డయల్** చేసాడు. నాలుగుసార్లు మోగాక అవతలివైపు **ఎత్తాడు.**

''హలో'' వినిపించిందో ఆడ కంఠం. ఆమె వయసు పాతికలోపే అనుకున్నాడు.

''హలో రాజుని'' చెప్పాడు ఉత్సాహం నటిస్తూ.

''రాజు?''

''మర్చిపోయారా? మనం ఓ పార్టీలో కలుసుకున్నాం కొద్దిరోజుల క్రితం.''

''ద్రోణప్ప ఇచ్చిన పార్టీలోనా?''

ఎప్పుడోగానీ అతనికిలాంటి అదృష్టం కలసిరాదు

''థాంక్‌గాడ్ గుర్తు పట్టారా?''

''బెంగుళూరు నుంచి ఎప్పుడొచ్చారు?''

''ఉదయం. నిజానికి ద్రోణప్పే నాకు మీ ఫోన్ నెంబరిచ్చాడు''

''ఓ''

''అతనికి చెప్పనంటే అతను మీ గురించి చెప్పిన రెండు మూడు రహస్యాలు చెప్పనా?'' గొంతు తమకంగా మార్చి అడిగాడు.

''చెప్పండి''

''పక్కలో మీ దగ్గర నిజమైన సుఖం దొరుకుతుందటగా''

''మిగిలిన రెండూ?'' అడిగిందామె వెంటనే.

''ఫోన్‌లో చెప్పకూడనివి. అవి మనం కలసినప్పుడు చెప్తాను''

''మీరే హోటల్‌లో వుంటున్నారు?'' అడిగిందామె.

''హాలిడే ఇన్'' నోటికి వచ్చిన హోటల్‌పేరు చెప్పాడు. రోజా ఆ హోటల్ మీదుగానే అతను ఇంటికి వచ్చేది.

''అడగడం నాదే తప్పు. ఇంకే హోటల్‌లో వుంటారు? అయితే అక్కడ నాకు కలవడం కుదరదు. ఇంకెక్కడైనా కలుద్దాం''

''తప్పకుండా. ఎక్కడ?'' అడిగాడు సాంబమూర్తి. నిజానికది అతనికి సౌకర్యం కూడా.

అబిడ్స్‌లోని ఓ స్టార్ రెస్టారెంట్ పేరు చెప్పింది.

''నేను టేబుల్ రిజర్వు చేయిస్తాను. సరిగ్గా గంట తరువాత అక్కడ కలుద్దాం''

ఫోన్ పెట్టేసారు అవతలవైపు.

సాంబమూర్తి నెమ్మదిగా రిసీవర్‌ని క్రెడిల్ మీద వుంచి గట్టిగా నిట్టూర్చాడు. క్రమంగా అతని మొహంలో చిరునవ్వు ప్రవేశించింది. తను కాలక్షేపానికి మొదలెట్టిన ఈ ఆట ఇలా దారి తీస్తుందనుకోలేదు.

ఆతనికి ఆమెని చూడబోతున్నానని ఎక్సైటింగ్ వున్నా మనసులో ఓ మూల కొద్దిగా భయంగా వుంది. తను ఆమెని ఎలా గుర్తు పడతాడు? అసలామె పేరేమిటి? తనని గతంలో చూసిన గుర్తుండదు ఆమెకి. అప్పుడు తన మీద అనుమానం వస్తే? అసలా ద్రోణప్ప ఎవరు! ఆమెకి ఏమవుతాడు? అతని వయసెంత?

పరిస్థితిని బట్టి తను అన్ని విషయాలూ ఆమెకి అనుమానం కలగకుండా ... ...డన్న ధైర్యం సాంబమూర్తికి ఉంది. ... ... బయట పడవచ్చు.

టక్ చేసుకుని పెట్టె అడుగున వున్న ... ... బూట్లు తొడుక్కుని ఆటోలో అబిడ్స్‌లోని ఆ ... రెస్టారెంట్‌కి చేరుకున్నాడు. ఆమెకన్నా ముందే వెళి లోపలికి వచ్చే ఆమెని గుర్తు పట్టడం తేలిక అనుకున్నాడు.


బయటే నిలబడ్డాడు. ఓ కారు వచ్చింది. అందులో నుంచి ఓ యువతి దిగింది. దిగి దాన్ని లాక్‌చేసి లోపలికి వంటరిగా రాసాగింది. ఆమె చేతిలో వేనిటీ బాగ్ వేలాడుతోంది. ముప్పై వున్నా ఆమె పాతికేళ్లపిల్లలా కనబడుతోందనుకున్నాడు.


''హలో రాజుని. ద్రోణప్ప ఫ్రెండ్‌ని'' ఆమె దగ్గరకు రాగానే నవ్వుతూ పలకరించాడు.

''హలో. సుజాత'' చెప్పిందామె చేతిని చాపుతూ.

ఆమె పేరు అంత తేలిగ్గా తెలుస్తుందనుకోలేదు. అదృష్టం ఇవాళ నా పక్షం అనుకున్నాడు మనసులో. తడబాటు లేకుండా అతను ఆమె చేతిని అందుకుని కరచాలనం చేసాడు. అతని వంక పరీక్షగా చూసి అడిగిందామె.

''ఎ ఎ ం బెంగుళూరులో ఏ రీట లో











కలిసామన్నమాట?''

''అవును. క్షణకాలమే. హైదరాబాద్ వస్తున్నానంటే మిమ్మల్ని కలవమని చెప్పి ఫోన్ నెంబరిచ్చాడు.''

''ద్రోణప్ప ఎలా వున్నాడు?''

''కులాసానే. రండి లోపలకు వెళ్దాం''

ఆమె అక్కడికి తరచు వస్తుందనుకున్నాడు సాంబమూర్తి. ఆమెని స్టివార్డ్ విష్ చేస్తే. ఇద్దరూ కూర్చున్నాక సూప్‌కి ఆర్డరిచ్చాడు.

''అంటే ద్రోణప్ప మీకు నా ఫోన్ నెంబరిచ్చి నన్ను కాంటాక్ట్ చేయమన్నాడా?'' అతన్ని గుచ్చి గుచ్చిచూస్తూ అడిగింది.

''అవును. లేకపోతే ఎందుకు కలుస్తాను?'' నిష్ఠూరంగా చెప్పాడు.

''వ్యాపారం గురించి మాట్లాడమన్నాడనుకుంటా? అతను మళ్లీ సరుకు ఎప్పుడు పంపిస్తాడట?'' అడిగింది.

''వారం రోజుల్లో. మీనుండి డబ్బు అందాక. మీకు ద్రోణప్ప సంగతి తెలుసుగా. డబ్బు డబ్బే అంటాడు'' తేలిగ్గా నవ్వాడు సాంబమూర్తి.

ఆమె నవ్వలేదు.

''మిగిలిన రెండు రహస్యాలు చెప్పనే లేదు?'' అడిగింది.

''పక్కమీదే చెప్పాలని''

ఆమె చిన్నగా నవ్వింది.

సూప్ వచ్చాక బటర్‌నాన్, బటర్ చికెన్, వెజిటబుల్ కోఫ్తాకి ఆర్డరిచ్చాడు సాంబమూర్తి. అతని జేబులో అయిదారు వందలుదాకా వున్నాయి.

భోజనం అయ్యాక డిసర్ట్‌గా కేరమెల్ కస్టర్డ్‌ని ఇద్దరికీ ఆర్డర్ చేసాడు. అది తింటూ అడిగాడు.

''పునర్దర్శనం?''

''ఇవాళ మా ఇంటికి రారాదూ?'' అడిగిందామె.

సాంబమూర్తి తన అదృష్టాన్ని తనే నమ్మలేక పోయాడు. అయినా బెట్టుగా చెప్పాడు.

''ఇంత రాత్రా?''

''సిటీలో ఒంటిగంట దాటేదాకా రాత్రి కింద లెక్కకాదు'' బతిమాలుతున్నట్లుగా చెప్పింది.

''సరే. మీ గురించిన ఆ రెండు రహస్యాలు తెలుసుకోవాలని వుండడం సహజం''

ఇద్దరూ ఆమె కారు ఎక్కారు. ఆమే డ్రైవ్ చేసింది. సాంబమూర్తికి స్పష్టంగా అర్థమైంది. ఆమె ఇంటికెళ్లాక జరగబోయేది.

తమ మధ్య సెక్స్ తప్పదు. ఎంతో హుషారుగా చిన్నగా ఈల వేయసాగాడు.

కారు అమీర్‌పేట చిన్నసందులోని గేటుముందు ఆగింది. ఎవరో గేటు తెరిచాక కారు లోపలికి పోనిచ్చిందామె. ఆ కాంపౌండ్‌లో ఓ యాభైయేళ్ల క్రితం నాటి ఇల్లు వుంది.

కారు దిగి ఆమె మౌనంగా లోపలకు నడిచింది. సందేహించకుండా ఆమెను అనుసరించాడు సాంబమూర్తి.

''కూర్చోండి'' చెప్పిందామె హాల్లోకి వెళ్లగానే''

ఆ సోఫాసెట్ ఖరీదు యాభైవేలు వుంటుందనుకున్నాడు. ఆమె మంచం ఎలా వుంటుందో?

కొద్దిక్షణాల్లో ఓ యాభైఏళ్లతను హాల్లోకి వచ్చాడు. సాంబమూర్తి ఇది ఎదురు చూడకపోవడంతో కొద్దిగా ఖంగుతిన్నాడు.

''ఇతనే'' చెప్పి సుజాత లోపలకి వెళ్లిపోయింది.

అతను తనవంక డేగ కళ్లతో చూస్తుండడం గమనించి చెప్పాడు సాంబమూర్తి.

''నా పేరు రాజు''

''కూర్చో''

సాంబమూర్తి కూర్చున్నాక అడిగాడతను.

''సో... నువ్వు ద్రోణప్ప మిత్రుడివన్నమాట''

''అవును.''

సాంబమూర్తికి అక్కడి వాతావరణం చాలా టెన్షన్‌గా తోచసాగింది.

''ఏ హోటల్‌లో బస చేస్తున్నారు?''

''హాలిడే ఇన్''

''రూం నెంబరెంత?''

''నెంబర్ త్రినాట్ సెవెన్''

''ద్రోణప్పకి ఫోన్‌చేస్తే తను ఎవర్నీ పంపలేదన్నాడు?'' అడిగాడాయన.

''అంటే... ద్రోణప్ప ఎందుకలా చెప్పాడు?''

గోడకి వేలాడు ఓ ఫోటోని చూపించి అడిగాడాయన.

''వీళ్లల్లో ద్రోణప్ప ఎవరు?''

పదిమందిదాకా వున్నారు. అంతా సూట్లలో వున్నారు. సాంబమూర్తి ఆ పది మంది మొహాల వంక చూసాక భుజాలెగరేసాడు.

''అసలు జరిగింది చెప్పమంటారా?''



## కుర్ర వినోద్‌ఖన్నా

**ఒక వైపు కొడుకు అక్షయ్ ఖన్నా బాలీవుడ్‌లో తన క్రేజ్‌ని పెంచుకుంటుంటే అతని తండ్రి వినోద్ ఖన్నా తన పర్సనాలిటీ విషయంలో బోల్డన్ని జాగ్రత్తలు తీసుకుంటూ ఇప్పుడు 10 కిలోల బరువు తగ్గి స్లిమ్‌గా తయారయ్యాడు. వినోద్‌ఖన్నాకి కూడా ఇప్పుడు మంచి మంచి పాత్రలున్నాయి. కొడుకు హీరోగా రంగప్రవేశం చేసినా తానేమీ తీసిపోలేదని నిరూపించడానికేనా ఈ పాట్లన్నీ అని సినీ జనాలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఒక రకంగా కొడుక్కి తండ్రే హీరోగా పోటీ వస్తున్నాడా అని అనుకుంటున్న వాళ్లూ లేకపోలేదు.**

**-జగన్**

గొంతు సర్దుకుని చిన్నగా నవ్వుతూ చెప్పాడు. తన అదృష్టం మొత్తం ఖర్చయిపోయిందనుకున్నాడు.

ఆయనేం మాట్లాడలేదు.

''నా పేరు సాంబమూర్తి. పోలీస్ హౌసింగ్ బోర్డులో క్లర్క్ కం టైపిస్టుగా పని చేస్తున్నాను. నాకు కాలక్షేపం కోసం కొత్త నెంబర్‌కి ఫోన్ చేసి మాట్లాడడం హాబీ. అలా మాట్లాడితే సుజాత... మీ అమ్మాయా? నన్ను గుర్తు పట్టినట్టుగా ఫోన్‌లో మాట్లాడింది. దాంతో సరదాగా ఆమెని కలిసానంతే. నాకెవరూ తెలీదు. ఇంతే జరిగింది. ఎనీ ఇన్ కన్వీనియెన్స్ టు యు. అయాం సారీ వెళ్తాను.''

ఆయన చిన్నగా నవ్వి చెప్పాడు.

''నీ కథ నిజమైతే బెంగుళూరులోని ద్రోణప్ప పేరెలా తెలుసు నీకు?''

''నాకు తెలీదు. మీ అమ్మాయే చెప్పింది. మై అపాలజీస్. వెళ్తాను''

''సుందర్‌లాల్ నిన్ను ఇంటి దగ్గర డ్రాప్ చేస్తాడు''

''సుందర్‌లాల్ ఎవరు? చూసారా? ఈ పేరు మీరే చెప్పారు.''

దాదాపు పహిల్వాన్‌లావున్న ఒకతను లోపలికి వచ్చాడు. అతని బుగ్గమీద కత్తిగాటు తాలూకు మచ్చ కనబడుతోంది.

''మీకెందుకు శ్రమ. నేను బస్‌లో వెళ్లగలను''

''నిన్ను సుందర్‌లాల్ డ్రాప్ చేస్తాడు'' కసురుతున్నట్లుగా చెప్పాడాయన.

''సరే. మీ ఇష్టం. ఒన్స్ అగైన్ సారీస్''

సుందర్‌లాల్ వంక ప్రశ్నార్థకంగా చూసాడాయన.

'సరుకు షిఫ్ట్ చేస్తున్నాం'' చెప్పాడతను.

సుందర్‌లాల్ సాంబమూర్తి చేతిని పట్టుకుని బలంగా లాగాడు.

ఆ పట్టులో స్నేహంలేదు. శత్రుత్వం తప్ప.

అతనివెంట సాంబమూర్తి బయటకి వెళ్లాడు. బయట రెండు లారీలు ఆగి ఉన్నాయి. వాటిల్లోకి కార్టన్లని తరలిస్తున్నారు.

ఓ అంబాసిడర్ కారు వచ్చి ఆగింది వాళ్లముందు. వెనుక సీట్లో ఇద్దరు కూర్చుని ఉన్నారు. సుందర్‌లాల్ చెప్పినట్లుగా సుందర్‌లాల్ ముందు ఎక్కి వెనుక వాళ్లమధ్య కూర్చున్నాడు సాంబమూర్తి.

కారు బయలుదేరింది. ఎవరూ ఏం మాట్లాడలేదు.

కొద్ది దూరం వెళ్లాక చెప్పాడు సాంబమూర్తి.

''అదిగో. అక్కడే ఆటో దగ్గర దింపితే చాలు. వెళతాను''

వాళ్లు అతని మాట లక్ష్యపెట్టలేదు. అతను చెప్పినవైపు కాక మరోవైపు పోనిచ్చారు కారుని.

''నిజం చెప్పండి. నన్నెక్కడికి తీసుకు వెళుతున్నారు?'' భయంగా దీనంగా ప్రశ్నించాడు సాంబమూర్తి.

కారులోని ఎవరూ జవాబు చెప్పలేదు. సాంబమూర్తికి అనిపించింది తను చాలా ప్రమాదంలో పడ్డాడని.


కారు టేంక్‌బండ్ పక్కన వున్న రోడ్డు మీదకి వచ్చింది. కారులోని ఒకతను నెమ్మదిగా జేబులోంచి ఓ మూడడుగుల ప్లాస్టిక్ తాడు తీసాడు. దానికి అటు ఇటు వున్న లూప్సలో చేతులుంచి పట్టుకున్నాడు.

''ఎందుకది?'' భయంగా తన మెడ చుట్టూ చేతులుంచుకుని అడిగాడు సాంబమూర్తి. కొద్ది నిముషాల్లో తన శవం హుస్సేన్‌సాగర్ నీళ్లల్లో తేలుతుందని ఊహించాడు.

''దయచేసి నన్ను వదిలేయండి. నేను రాంగ్‌నెంబర్‌కి ఫోన్ చేసి మాట్లాడడంతో...''

అకస్మాత్తుగా బ్రేక్‌వేసి కారు ఆపాడు డ్రైవర్.

హెడ్‌లైట్ల కాంతిలో ఎదురుగా రోడ్డుకి అడ్డంగా స్టాప్



ఎక్సయిజ్ అండ్ ప్రొహిబిషన్ అన్న ఎర్ర అక్షరాలుగల బోర్డు యూనిఫారంలో వున్న ఎక్సయిజ్ సిబ్బంది కనబడ్డారు.

నలుగురు కారుని చుట్టు ముట్టారు.

''అంతా దిగండి'' ఆజ్ఞాపించాడు వాళ్లలో ఒకరు.

సాంబమూర్తి క్షణం ఆలస్యం చేయలేదు. గట్టిగా అరిచాడు.

''హెల్ప్... హెల్ప్, వీళ్లు నన్ను కిడ్నాప్ చేసారు''

మిగిలినవాళ్లు సీట్ల కింద, డిక్కీలో డేష్ బోర్డుల్లో కారుని క్షుణ్ణంగా వెదుకుతుంటే సాంబమూర్తిని తమ ఏసిపి దగ్గరకి తీసుకువెళ్లాడు ఓ కానిస్టేబుల్.

''ఏమిటి?'' అడిగాడయాన భయంతో పాలిపోయిన సాంబమూర్తి వంక చూస్తూ.

సాంబమూర్తి వణికే కంఠంతో గబగబా చెప్పేది మొత్తం విన్నాడు. ఆ కారులో ఒకరి దగ్గర అతను చెప్పిన తాడు కనిపించడంతో ఏసిపికి సాంబమూర్తి మాటల మీద కొంత నమ్మకం ఏర్పడింది.

సాంబమూర్తి చూపించిన దారిలో పది నిముషాల్లో అమీర్‌పేటలోని ఆ ఇంటికి చేరుకున్నారంతా.

గేటు దగ్గర సరిగ్గా వాళ్ల జీప్‌కి మొదటి లారీ ఎదురొచ్చింది.

★★★

ఆ తర్వాత సాంబమూర్తి కాలక్షేపం కోసం ఇష్టం వచ్చిన నెంబర్‌కి ఫోన్ చేయడం మానేసాడు.

అక్రమ మద్యం పట్టించినందుకు దాని విలువలో పదిశాతం సాంబమూర్తికి ముట్టిందన్నది వేరే సంగతి.

★

# కళలను పెంచే శ్రీమూకాంబిక

శ్రీమూకాంబిక ఆలయం కర్ణాటక రాష్ట్రంలోని కొల్లూరు గ్రామంలో ఉంది. ఇది మాంగలూర్ పట్టణానికి *140* కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇక్కడి నుండి ప్రతి గంటకి ఒక బస్సు ఉంది. *3,4* గంటల ప్రయాణం.


ఘనమహారణ్య మధ్యలో, పర్వతశ్రేణులు వలయాకారంలో చుట్టుముట్టి ఉండగా శ్రీ చక్రంపై శ్రీమూకాంబిక నెలకొని కలియుగంలో భక్తులపాలిట కల్పవృక్షమైంది.

దేవిముందు జ్యోతిర్లింగం స్వయంభూలింగం. ఇది సువర్ణ రేఖతో రెండు భాగాలుగా విభజించబడి ఉంది. కుడివైపు కొంచెము పెద్దగా ఉండి దేవి శివునికన్న శక్తివంతమైందని తెలుపుతూంది ఎడమ వైపు శివరూపం.

ప్రతిరోజు భక్తులచే సేవలు, పూజలు జరుపబడతాయి. అభిషేకం, అర్చన మూడు పూటలా జరుపుతారు. ప్రతిరోజు భక్తులు కూడా తమ తమ కోర్కెల ప్రకారం చండీయాగం జరిపిస్తారు. ఇక్కడ *3* చండీహోమ కుండములున్నాయి. దేవిని పూజలప్పుడు విలువైన నగలతో అందంగా అలంకరిస్తారు. దేవి హారం మధ్యగా అతివిలువైన *70* కారెట్స్ ఎమరాల్డ్ అరచేతి అంత పెద్దగా ఉండి చుట్టూ విలువైన వైఢూర్యాలతో పొదగబడి ఉంది. మరింకెన్నో విలువైన హారాలు ఉన్నవి.

ఉదయం *8* గంటలకు అభిషేక పూజానంతరం సూర్యకిరణాలు లింగంపై ప్రతిబింబిస్తుండగా అద్దంలో చూపించి సువర్ణరేఖ గురించి చెప్తారు. ఈ శివశక్తి రూప దర్శనం ఒక దివ్యానుభూతి.

గుడిలో ఒక ప్రక్కగా క్షేత్రపాలకుడు వీరభద్రస్వామి ఆలయముందు దేవి పూజానంతరం అర్చన, హారతులు జరుగుతాయి. భస్మార్చన వేయించేవారికి



బాలగ్రహపీడ, ఇతర గ్రహదోషాలు పోతాయి.

మరొక ప్రక్క సుబ్రమణ్యస్వామి ఆలయముంది. దీని ప్రక్కగా మహా సరస్వతి మండపము ఉంది. ఇక్కడ పూజలు వివిధ కళారాధనలు జరుగుతాయి. దేవి ఎదుట తమ కళలను ప్రదర్శించిన అది వేయిరెట్లు వృద్ధిచెందుతాయి ఇక్కడ సౌపర్ణికానది సర్వరోగ నివారిణిగా, సర్వపాపహారిణిగా పేరుపొందింది. ఈనీరు చాలా స్వచ్ఛంగా, *64* పుణ్యతీర్థాల కలయికతో, *4* రకాల సంజీవిని ఔషధులతో భక్తావళికి సంజీవినిగా పనిచేస్తుందంటారు.

ఇక్కడ (విజయదశమి) దసరా సందర్భంగా నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతాయి. దేశం నలుమూలల నుండి భక్తులు వేల సంఖ్యలో వస్తారు. ఈ సమయంలో కళాకారులు దేశం నలుమూలల నుండి వచ్చి తమ కళలను ప్రదర్శించి భక్తుల నలరించి దేవి అనుగ్రహపాత్రులవుతారు.

**-వ్యాసం: జి. సుజాతరావు**

**ఫోటో: జి. వెంకట్రావు★**